# ప్రజల మాట ప్రగతి బాట

## జుక్కల్ నియోజకవర్గం


పిట్లంలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రం


డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి తరలివెళ్తున్న సిబ్బంది


పెద్దకొడప్‌గల్‌లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో రాణి

### ఎన్నికలకు

# ఏర్పాట్లు పూర్తి

- కేంద్రాలకు తరలిన ఎన్నికల సిబ్బంది
- పోలీసుల బందోబస్తు

మద్నూర్, నవంబర్ 29: నేడు నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎన్నికల విధులను నిర్వహించే సిబ్బందికి సామగ్రిని అప్పగించి, సంబంధిత గ్రామాలకు తీసుకువెళ్లారు. విధులకు వచ్చిన సిబ్బంది ఈవీఎంలను తీసుకొని తమకు కేటాయించిన గ్రామాలకు వెళ్లారు. రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ కలెక్టర్ మనుచౌదరి విధులను నిర్వహించే సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికలకు సంబంధించి సిబ్బందిని నియమించామని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ముజీబ్ తెలిపారు. 255 పోలింగ్ కేంద్రాలకు 306 మంది ప్రిసైండింగ్ ఆఫీసర్లు, 306 మంది అసిస్టెంట్ ప్రిసైండింగ్ ఆఫీసర్లు, 612 మంది అదర్ పోలింగ్ ఆఫీసర్లు, 25 రూట్లకు 25 మంది సెక్టోరల్ ఆఫీసర్లు, 55 మంది మైక్రో అబ్జర్వర్లు, 510 మంది పోలీసు సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. 55 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని అక్కడ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని చెప్పారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, ఓటర్లు తమ ఓటును వినియోగించుకోవాలని సూచించారు.


పెద్దకొడప్‌గల్‌లో ఏర్పాటుచేసిన మోడల్ పోలింగ్ కేంద్రం

***పోలింగ్ కేంద్రాలు సిద్ధం..***

పిట్లం, నవంబర్ 29: అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా మండల అధికారులు పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. కేంద్రాల వద్ద ర్యాంపులు, ట్రై సైకిల్‌ను అందుబాటులో ఉంచారు. మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఓటర్లను ఆకట్టుకునే విధంగా పోలింగ్ కేంద్రాన్ని అధికారులు అలంకరించారు. ప్రజలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. చిల్లర్గి, రాంపూర్, గోద్మేగాం, తిమ్మానగర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద పకడ్బందీ బందోబస్తును ఏర్పాటుచేశారు.

***పెద్దకొడప్‌గల్‌లో 25 పోలింగ్ కేంద్రాలు..***

పెద్ద కొడప్‌గల్, నవబంర్ 29: శాసన సభ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలో ఓటర్లను ఆకర్షించే విధంగా పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. రకరకాల పూలతో అందంగా అలంకరించారు. మండలంలో మొత్తం 25 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో రాణి తెలిపారు. మొత్తం 150 మంది సిబ్బంది విధులను నిర్వహిస్తున్నారని తహసీల్దార్ దశరథ్ తెలిపారు. పోలీసులు బందోబస్తును నిర్వహిస్తున్నారు.


చిల్లర్గిలో బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు


సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి


సిబ్బంది వివరాలు పరిశీలిస్తున్న ఆర్వో మనుచౌదరి


సామగ్రితో తరలుతున్న సిబ్బంది


సామగ్రిని సరిచూసుకుంటున్న సిబ్బంది

## వాహనాల తనిఖీ


కారును తనిఖీ చేస్తున్న పోలీసు

పిట్లం, నవంబర్ 29: మండలకేంద్రంలో పోలీసులు బుధవారం ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. వాహనానికి సంబంధించిన అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. ఎన్నికల దృష్ట్యా వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక పోలీసులతోపాటు తనిఖీ బృందం సభ్యులు కూడా ఉన్నారు.


kotak® కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: 27-BKC, C-27, G బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (E), ముంబాయి-400 051.
రీజినల్ ఆఫీస్: # 6-3-1109/1, 2వ అంతస్తు, నవభారత్ ఛాంబర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500 082.

**డిమాండ్ నోటీస్**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద స్టాట్యూటరీ నోటీస్.** బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949 ప్రకారం బ్యాంకింగ్ కంపెనీ అయిన **కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు దాని **నమోదిత కార్యాలయం 27 BKC, C27, G బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (E), ముంబాయి-400 051** వద్ద కలిగి మరియు దాని **బ్రాంచ్ కార్యాలయం మరియు రీజినల్ ఆఫీస్: 6-3-1109/1, 2వ అంతస్తు, నవభారత్ ఛాంబర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500 082** వద్ద కలిగినవారు (ఇకమీదట **"బ్యాంక్/KMBL"**గా పిలువబడుతుంది) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద నియమితులైన వారు ఇందుమూలంగా దిగువ నోటీస్ మీకు జారీ చేస్తున్నారు.
ఈ నోటీస్ సదరు చట్టంలోని సెక్షన్ 13(2) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 3 ప్రకారం జారీ చేయబడినది.

| వినియోగదారు పేరు (రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) రుణ ఖాతా నెం.లతో | డిమాండ్ నోటీస్ ప్రకారం బకాయి మొత్తం |
| --- | --- |
| **Loan A/c No.WC OD 7780569320, Term Loan 7497CL0100000004 & CRN No.625908999**<br>**1) M/s. శ్రీ దుర్గాలక్ష్మీ ట్రేడర్స్**, ప్రాతినిధ్యం వహించు దాని యజమాని: **శ్రీ పవన్ అగర్వాల్**, #10-3-59, పట్‌మాస్ హైస్కూల్ ఎదురుగా, ఫతేనగర్ మెయిన్ రోడ్డు, హైదరాబాద్-500018 **(రుణగ్రహీత), 2. శ్రీ పవన్ అగర్వాల్, తండ్రి శ్రీ మేఘ్‌రాజ్ అగర్వాల్**, లక్ష్మీ సరస్వతి అపార్ట్‌మెంట్స్, #2-6-16/17, ఫ్లాట్ నం. G2, బ్లాక్-B, LIC కాలనీ, సిఖ్ విలేజ్, సికింద్రాబాద్-500009 **మరియు: 2. శ్రీ పవన్ అగర్వాల్, తండ్రి శ్రీ మేఘ్‌రాజ్ అగర్వాల్**, C/o.#10-3-59, పట్‌మాస్ హైస్కూల్ ఎదురుగా, ఫతేనగర్ మెయిన్ రోడ్డు, హైదరాబాద్-500018 **మరియు: 2. శ్రీ పవన్ అగర్వాల్, తండ్రి శ్రీ మేఘ్‌రాజ్ అగర్వాల్**, విల్లా నం. 42, డోర్. నం. 1-31-955/42, మానసరోవర్ విల్లాస్-II, మిలిటరీ డెయిరీ ఫారమ్ రోడ్డు, వార్డ్ నం.7, లోటస్ పాండ్ కాలనీ, కానాజీగూడ, తిరుమలగిరి, సికింద్రాబాద్-500015 **మరియు: 2. శ్రీ పవన్ అగర్వాల్ తండ్రి శ్రీ మేఘ్‌రాజ్ అగర్వాల్**, ఇం.నం. 1-7-64/4/D/36, ప్లాట్ నం. 21, తడ్కోల్ గ్రామం, బాన్స్‌వాడ (మం), నిజామాబాద్-503187. **(సహ-రుణగ్రహీత/హామీదారు), 3. శ్రీమతి శిల్ప అగర్వాల్, భర్త శ్రీ పవన్ అగర్వాల్**, లక్ష్మీ సరస్వతి అపార్ట్‌మెంట్స్, #2-6-16/17, ఫ్లాట్ నం. G2, బ్లాక్-B, LIC కాలనీ, సిఖ్ విలేజ్, సికింద్రాబాద్-500009 **(సహ-రుణగ్రహీత/హామీదారు)** | **డిమాండ్ నోటీసు తేది: 20-నవంబర్-2023, NPA తేది: 25-అక్టోబర్-2023**<br>**ఓవర్ డ్రాఫ్ట్ 7780569320 కొరకు మొత్తం బకాయి: 20-నవంబర్-2023 నాటికి రూ. 2,45,91,166/- (రెండు కోట్ల నలభై ఐదు లక్షల తొంభై ఒక్క వేల నూట అరవై ఆరు రూపాయలు మాత్రమే)**<br>**ECGL టర్మ్‌లోన్ 7497CL0100000004 కొరకు మొత్తం బకాయి 20-నవంబర్-2023 నాటికి రూ. 5,90,137.31 (ఐదు లక్షల తొంభై వేల నూట ముప్పై ఏడు రూపాయల ముప్పై ఒక్క పైసలు మాత్రమే)**<br>**పూర్తి మొత్తం: 20-నవంబర్-2023 నాటికి రూ. 2,51,81,303.31 (రెండు కోట్ల యాభై ఒక్క లక్షల ఎనభై ఒక్క వేల మూడు వందల మూడు రూపాయల ముప్పై ఒక్క పైసలు మాత్రమే).** |

**తనఖాపెట్టిన ఆస్తి వివరణ: KMBLకి తనఖాపెట్టిన స్థిరాస్తుల సవివరమైన వివరణ: రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 1017 ఆఫ్ 2022, SRO బాన్స్‌వాడ క్రింద ఐటం నం. 1:** నిజామాబాద్ జిల్లా, తడ్కోల్ గ్రామ పంచాయతీ లిమిట్స్ పరిధిలో, ఇపుడు బాన్స్‌వాడ మున్సిపల్ కౌన్సిల్ లిమిట్స్‌లోకి విలీనం చేయబడిన, కామారెడ్డి జిల్లా, బాన్స్‌వాడ మండలం, తడ్కోల్ గ్రామం (ఇపుడు బాన్స్‌వాడ మున్సిపాలిటీలోకి విలీనం చేయబడింది) వద్ద గల ప్లింత్ ఏరియాలు గ్రౌండ్ ఫ్లోర్ 1098.20 చ.అడుగులు, ప్లింత్ ఏరియాలు మొదటి అంతస్తు 1098.20 చ.అడుగులు, మొత్తం ఏరియా విస్తీర్ణం 222.22 చ.గజాలు లేదా 185.79 చ.మీటర్లు, సర్వే నంబర్లు 66/2 & 66/3లో గల ప్లాట్ నం. 21పై నిర్మించిన ప్రస్తుత R.C.C. రూఫ్ (G+1) నివాస ఇంటి నం. (1-7-64/4/D/36) (పాత G.P ఇంటి నం. 7-64/4/D/36) యావత్తు మరియు **సరిహద్దులు: ప్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** మున్సిపాలిటీ రోడ్డు, **దక్షిణం:** అప్పారావు ప్లాట్, **తూర్పు:** సాయి బాబా ఇల్లు, **పశ్చిమం:** మక్బూల్ బేగం ప్లాట్. ప్రస్తుత మరియు భవిష్యత్ రెండింటిలో భూమికి లేదా భూమికి జతచేసిన దేనికైనా శాశ్వతంగా జతచేసిన అన్ని ఫిక్చర్లు మరియు ఫర్నిచర్, ప్లాంట్ మరియు మెషినరీ మరియు దానికి అన్ని అడిషన్స్ మరియు సంబంధిత తనఖా తేదీ తర్వాత/నుండి ఏ సమయంలోనైనా దానిపై స్థాపించే/నిర్మించే భవనాలు మరియు కట్టడాలు మరియు దానిపై ప్రస్తుతంగల అన్ని భవనాలు మరియు కట్టడాలతో సహా. **రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 2045 ఆఫ్ 2017, రిజిస్టర్డ్ ఆఫీస్ వల్లభ్‌నగర్ RO క్రింద ఐటం నం. 2:** ప్రస్తుతం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా (గతంలో రంగారెడ్డి జిల్లా), బ్లాక్ నం. 30, వార్డ్ నం. 1, GHMC అల్వాల్-సర్కిల్ 16 పరిధిలో అల్వాల్ మండలం, కానాజీగూడ గ్రామం వద్ద గల మానసరోవర్ విల్లాస్-II, సర్వే నంబర్లు 357, 358 & 359లో 170 చ.గజాలు లేదా 142.12 చ.మీటర్ల విస్తీర్ణపు భూమి, ప్లాట్ నం. 67, 68, 69, 84, 85 & 86పై నిర్మించిన 2750 చ.అడుగుల మొత్తం బిల్టప్ ఏరియాతో గ్రౌండ్+రెండు అంతస్తులు (అనగా GF=974 చ.అడుగులు, FF=974 చ.అడుగులు & SF=802 చ.అడుగులు) కలిగిన ఇండిపెండెంట్ బంగ్లా నం. 42, మున్సిపల్ కొత్త నం. 1-31-955/42 (పాత నం. 30-102/17) యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** బంగ్లా నం. 49, **దక్షిణం:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **తూర్పు:** బంగ్లా నం. 43, **పశ్చిమం:** బంగ్లా నం. 41. ప్రస్తుత మరియు భవిష్యత్ రెండింటిలో భూమికి లేదా భూమికి జతచేసిన దేనికైనా శాశ్వతంగా జతచేసిన అన్ని ఫిక్చర్లు మరియు ఫర్నిచర్, ప్లాంట్ మరియు మెషినరీ మరియు దానికి అన్ని అడిషన్స్ మరియు సంబంధిత తనఖా తేదీ తర్వాత/నుండి ఏ సమయంలోనైనా దానిపై స్థాపించే/నిర్మించే భవనాలు మరియు కట్టడాలు మరియు దానిపై ప్రస్తుతంగల అన్ని భవనాలు మరియు కట్టడాలతో సహా.

**తేది: 30.11.2023, ప్రదేశం: హైదరాబాద్ & బాన్స్‌వాడ**
**సం/- అధీకృత అధికారి, కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ తరపున**



నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.